AP NATIONAL GREEN CORPS

# APNGC – Organized TOT workshop on Green School Programme held at Tirupati on 15-12-2017.










# APNC – Celebration of TOT Workshop held at Tirupati on 15-12-2017

ఆంధ్రజ్యోతి
చిత్తూరు ● శనివారం 16 డిసెంబరు 2017

## పాఠశాలలను పచ్చదనంతో నింపండి

### పద్మావతి వర్సిటీ వీసీ దుర్గాభవాని పిలుపు



సెమినార్‌లో ప్రసంగిస్తున్న మహిళా వర్సిటీ వీసీ దుర్గాభవాని

తిరుపతి (విశ్వవిద్యాలయాలు): [illegible]

TET + DSC
తేజ

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



ప్రసంగిస్తున్న వీసీ దుర్గాభవాని

తిరుపతి అన్నమయ్య సర్కిల్: పర్యావరణాన్ని కాపాడడం ప్రతి పౌరుని బాధ్యత అని పద్మావతి మహిళా వర్సిటీ వీసీ దుర్గాభవాని తెలిపారు. శ్రీపద్మావతి మహిళా వర్సిటీ సవేరా సమావేశ మందిరంలో శుక్రవారం పర్యావరణంపై ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులతో నేషనల్ గ్రీన్ స్కూల్ ఆడిటింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో 250 పాఠశాలలు నేషనల్ గ్రీన్‌కోర్ కింద పనిచేస్తున్నాయన్నారు. అందులో పర్యావరణ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్ర నేషనల్ గ్రీన్ కోర్ డైరెక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో గ్రీన్ ఆడిటింగ్‌లో 230 పాఠశాలలు నమోదయ్యాయన్నారు. 120 పాఠశాలల్లో గ్రీన్ ఆడిటింగ్‌పూర్తి చేశామని తెలిపారు. జిల్లా కో-ఆర్డినేటర్ నీలకంఠయ్య, సీఎస్ఈఈ శాస్త్రవేత్త రంజిత మీనన్, ఉప విద్యాధికారి లింగయ్య, ఎస్వీ మ్యూజియం డైరెక్టర్ రంగనాయకులు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సువర్ణలతదేవి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మహిళా విశ్వవిద్యాలయం(తిరుపతి), న్యూస్‌టుడే: పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వి.దుర్గాభవాని పేర్కొన్నారు. నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో మహిళా వర్సిటీ సావేరి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన హరిత పాఠశాలల మదింపు కార్యశాల(వర్క్‌షాప్)కు వీసీ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ.. గతంలో పచ్చదనంతో భూమి కనిపించేదని, ప్రస్తుతం మానవ తప్పిదాలవల్ల ఆ పరిస్థితి లేదన్నారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నేషనల్ గ్రీన్ కోర్ రాష్ట్ర సంచాలకులు కృష్ణమూర్తి మాట్లాడుతూ న్యూదిల్లీ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ వారు చేపడుతున్న నేషనల్ గ్రీన్ కోర్ మదింపు కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. సీఎస్ఈ శాస్త్రవేత్త రంజితామీనన్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో గ్రీన్ కోర్ కో-ఆర్డినేటర్ నీలకంఠయ్య ఆధ్వర్యంలో 230 అయ్యాయని చెప్పారు. ఇందులో 120 పాఠశాలలు గ్రీన్ ఆడిటింగ్ పూర్తి చేసి జాతీయ స్థాయిలో చిత్తూరు జిల్లాను మొదటి స్థానంలో నిలపడం అభినందనీయమన్నారు. తిరుపతి ఉప విద్యాశాఖాధికారి లింగయ్య మాట్లాడుతూ పచ్చని ప్రకృతి తల్లిలాంటిదన్నారు. ప్రకృతిని, పచ్చదనాన్ని కాపాడుకోవడం మన బాధ్యతని చెప్పారు. ఎస్వీ మ్యూజియం సంచాలకులు ఆచార్య రంగనాయకులు మాట్లాడుతూ చదువుతోపాటు ప్రకృతి పరిరక్షణలో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న గ్రీన్ కోర్ శిక్షకులకు వారి జిల్లాల్లో చేయాల్సిన పనులను, ప్రణాళికలను అమలు చేసే విధానాలను జిల్లా కో-ఆర్డినేటర్ నీలకంఠయ్య వివరించారు. మహిళా వర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ ఆచార్య సువర్ణలతాదేవి మాట్లాడుతూ గ్రీన్‌కోర్‌లో మహిళా వర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు భాగస్వాములవుతారని చెప్పారు. కార్యక్రమంలో కడప, నెల్లూరు, అనంతపురం, చిత్తూరు జిల్లాల నుంచి కో-ఆర్డినేటర్లు, నోడల్ అధికారులు, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు, వలం